International Journal of Multidisciplinary Advanced Research Trends(IJMART)
A Peer Reviewed (Referred) International Jounral
http://ijmart.in/
Email: editor.ijmart@gmail.com
ISSN : 2349-7408

Vol. IV, Issue 2(2)
(November- 2018)

RESEARCH ARTCLE

# మానవత్వంతో కూడిన ఆనందం... డా॥ శంకరనారాయణ హాస్యావధానం

# [A Joy with Humanism – Dr. SankaraNarayana's HASYAVADHANAM]

**Dr. Kappaganthua Madhusudan**
Principal, Sri Sadhana Degree College, MARKAPUR (AP)



**K. Madhusudan**

## ABSTRACT

'అవధానం' అనేది తెలుగు సాహిత్యానికి మాత్రమే దక్కినఅపూర్వమైన, అనితరసాధ్యమైన కళ. మానవ మేధస్సుగొప్పదా? యాంత్రిక, సాంకేతిక సామర్థ్యంగొప్పదా? అంటే–ఎంతగొప్ప శాస్త్రసాంకేతిక అద్భుతాలైనా మానవ మేధస్సు నుండి పుట్టినవేనని, మెదడుపని తీరును సాంకేతిక ఆధారాలతో కొలవలేమని నిరూపించడానికి సాహిత్యపరంగా దొరికే ఒక ఉపకరణంఅవధానకళ. అస్తవ్యస్తంగా సాగే ఆలోచనల వాహినిని అదుపులోకి తీసుకొని, ఏకాగ్రతతో రమణీయ కవన ప్రవాహంగా, ఎలాకోరితే అలా విభిన్నరీతులతో ఉరకలెత్తే కవితాప్రవాహంగా అవధానకళవిశిష్ఠతను సంతరించుకుంది. వైద్యశాస్త్రం ఈ కళద్వారా జరిగే మెదడుఆంతరంగిక క్రియను పరిశీ లించేందుకు పరిశోధనలు చేసింది. సాంకేతికతకు కూడా అందని నాడీసంబధమైన వైజ్ఞానిక పనితీరు పట్ల బెంగళూరు పరిశోధనాకేంద్రం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. అంతటిగొప్ప అవధానకళతో తెలుగు నేలమీదనే మరిన్ని కొత్తరూపాలకు రూపుదిద్దుకున్నాయి. అలాంటి వాటిలో హాస్యావధానం ఒకటి.ఆంధ్రరాష్ట్రంలోని ప్రకాశంజిల్లా మార్కాపురం వాసి డా॥ టి. శంకరనారాయణ రూపరచిన ఈ కళ వందలాది ప్రదర్శనలతో దేశవిదేశాలలో జననీరాజనాలందుకుంటోంది. కేవలం నవ్వుకోడానికేగాక విలువలను, సామాజిక ఐక్యతను , కుటుంబసంబంధాల పవిత్రతను, భారతదేశ సంస్కృతి, వైభవాలనుమరింత బలపరచే ఒక ధార్మిక యజ్ఞంగా సాగుతున్న హాస్యావధాన తీరుతెన్నులను వివరించేదే ఈపరిశోధకవ్యాసం.

"ఎక్కడ జూచినన్‌గవులె, యెక్కడజూడ శతావధానులే
యెక్కడజూడ నాశుకవులెక్కడజూడ బ్రంబంధ కర్తలే
దిక్కరులంచు బేర్వడిన తిరుపతి వేంకటసూరులేగు నా
పక్కలనెల్ల నీ కడుపు పండినదమ్మ , తెలుంగు తేజమా ! "

అన్నారు ప్రముఖ శతావధాని వేలూరి శివరామశాస్త్రి. తిరు
పతివేంకటకవుల ప్రభతో అవధానవిద్య మహోన్నతంగా రా
ణించింది. వేలాది అవధాన పండితులతో తెలుగు సాహి
త్యవనంసుసంపన్నమైంది. ప్రపంచంలో మరేభాషకూ లే
ని ప్రత్యేకత, గౌరవం ఆంధ్రభాష పొంద గలిగింది, నిలబె
ట్టుకోగలిగిందికూడా. తెలుగు కవిపండితులు నిర్వహించే
అవధాన విద్యా ప్రదర్శనలలోని క్లిష్టతతో కూడిన మాధ
ుర్యానికి, ధారాశుద్ధితో సాగే కవనానికి, సద్య స్ఫూర్తికి,
కవితాధోరణికి, ధారణకు తలపండిన మేధావులుసై
తం దాసోహమన్నారు. అవధానకళ అభ్యాసంతో అలవడే వి
ద్యనా, భగవత్ప్రసాదలబ్దమా, తపస్సాధ్యమా అంటూ చర్చోప
చర్చలు జరిగాయి. ఇంకా జరుగుతున్నాయి. వేధాధ్యయ
న పరంగా యేర్పడిన ఈ అవధాన శబ్దందాదాపు 13వ
శతాబ్దినుండి కవనవిద్యగా విస్తృతమైనట్లు కొలచెలమ
మల్లినాథసూరిమొదలు, చరికొండ ధర్మన తదనంతర
కవుల పరంపర సాహిత్యావధానాలు చేసినట్లు సాహిత్య
చరిత్రను పరిశోధించిన అనేక మంది పెద్దలు తేల్చి
చెప్పారు. శతావధానాలు, శతలేఖిన్యవధానాలు, శతఘం
టావధానాలు, అష్టభాషావధానాలు, అష్టావధానాలు,
ఇలా విస్తృతమౌతూ 19వ శతాబ్దం అవధానవిద్యకు ఒక
స్వర్ణయుగంగా భాసిల్లింది. పండిత, పామరులనుసైతం
అబ్బురపరచే ఈ కళ తెలుగుభాషలో శాఖోపశాఖలుగా
అవధాన శబ్దంతో మరిన్ని ఉపవిద్యలు ఆవిర్భవించేందుకు
దారులు తెరచింది. విమర్శకాగ్రేసరులైనడాక్టర్
దివాకర్ల వెంకటావధానిగారన్నట్లు . . .

"అసమానం బగు పాండితీ గరిమ, సద్యస్ఫూర్తి, హాస్యోక్తి వి

International Journal of Multidisciplinary Advanced Research Trends(IJMART)
A Peer Reviewed (Referred) International Jounral
http://ijmart.in/
Email: editor.ijmart@gmail.com
ISSN : 2349-7408

న్యసనం బాసుకవిత్వ సంపద, పురాణోక్తి ప్రబోధక్రియా

భ్యసనం బద్భుత ధారణామహిమ అత్యావశ్యకంబుల్ సు
రసికుల్ మెచ్చ వధాన కార్యము సభారమ్యంబుగా జేయగన్"

అసమానమైన పాండిత్యము, తక్షణమే చమత్కారపూరితంగా స్పందించగల ప్రతిభ,

హృదయాహ్లాదమొనర్చగల హాస్య ప్రసంగ సమర్థత, నల్లేరు<sup></sup>పై బండిలా పద్యాన్ని పరుగెత్తించగల ఆశుకవనం,పురాణాది నానావిద్యలపైపట్టు, వీటికితోడు అద్భుతధారణాశక్తి అవధానాలకు అనన్య సమర్థతను, దృఢత్వాన్ని, ప్రతిష్ఠను తెచ్చిపెట్టాయి. సరిగ్గా ఈ గుణాలనే అన్వయించు కుంటూ, విస్తృతపరుస్తూ కొత్త అవధాన విద్యలు ప్రభవించాయి. అలాంటి వాటిలో సాంకేతికంగా రూపొందించిన నేత్రావధానం, అంగుష్టావధానం, ఖడ్గావధానం, గమనావధానం, భ్రూకళావధానం, అక్షరముష్టికావధానం, ఘంటావధానం, పుష్పావధానం, వంటివి ప్రముఖమైనవి.

శాస్త్రసంబంధ విద్యలుకూడా అవధానకళను ఆహ్వానించాయి. ఫలితంగాగణితావధానం, గణిత అష్టావధానం, జ్యోతిషావధానం, వైద్య అష్టావధానం, అక్షరగణితావధానం వంటివి ఆవిర్భవించాయి. కళాసంబంధంగా నాట్యావధానం, సంగీతావధానం లాంటివి; ఇక కేవల ధారణా సంబంధిగా, ధారణావధానం ప్రభవించగా అవధానశబ్దంతో మరికొన్ని విద్యలు రూపరచబడ్డాయి. నవ నాగరికతలో పరుగుల జీవనం గడుపుతూ సహజత్వాన్ని, ఆనందాన్ని, ఆస్వాదనను కోల్పోతున్న జనావళికి జీవిత మాధుర్యాన్ని గుర్తుచేస్తూ, అంతరాంతరాల్లో పేరుకుపోతున్న సహజ ఆనందాన్ని, ఆహ్లాదాన్ని వెలికితీసి,మానవసంబంధాల్ని మెరుగుపరచి ధృఢతరం చేసే ప్రయత్నంలో మరొక వినూత్న ప్రక్రియ వెలసింది అదే - హాస్యావధానం.

" వాక్, అంగాది వికార దర్శన జన్మా వికాసాఖ్యో హాసః"
అంటుంది రసగంగాధరమనే అలంకార శాస్త్రం. ప్రత్యేకమైన ఆకారాలు, ఆలాపములు, చేష్టలు మొదలైన వానిని చూడటంద్వారా కలిగే మనోవికాసమే హాసమని ఆలంకారికుల నిర్వచనం. వాగ్వికారాల ద్వారాజనించే చిత్తవికారరూపమైన వృత్తివిశేషంకూడా హాస్యంగా చెప్పబడుతుంది.హృదయాహ్లాదమొనరించడం, హాస్యరస విశిష్ఠత. వాక్సంబంధమైన ప్రజ్ఞతో ఆశుధారను లంగరించుకొని సభాజనులను ఆశ్చర్యపరుస్తూ ఆనంద పరవశులను చేసే ప్రక్రియగానూ రసపరమైన ఏకాగ్రత, సద్యస్ఫూర్తి, ఆశుధోరణి అనే మూడులక్షణాల సమగ్రరూపంగానూ ఏర్పడినకళ హాస్యావధానం.

నవ్వడం ఒకభోగం - నవ్వించడం ఒకయోగం-నవ్వకపోవడం ఒకరోగం అన్నారు

విఖ్యాత హాస్యరచయిత జంధ్యాల.యాంత్రిక జీవన విధానంలో మానసికశ్రమను తొలగించి,

సేదతీర్చి తిరిగి కార్యోన్ముఖులుగా చేయగలిగేది హాస్యమేకదా. స్వయంగా కవి, అష్టావధానియైన తురుమెళ్ళ శంకరనారాయణరావు సరిగ్గా ఈ ఉద్దేశంతోనే హాస్యావధానమనే సరి

కొత్తకళకు రూపమిచ్చారు. "చిత్తైకాగ్రమ్ అవధానమ్" అంటారు కాబట్టి సరిగ్గా ఈ సూత్రాన్ని

తన కళకు అన్వయించుకున్నారు. సాహిత్య అవధానాల్లో కనుపించే ధారణను, పృచ్ఛకులసంఖ్యను తనకళలో తొలగించారు. హాస్యావధానంలో ధార మాత్రమే ప్రధానం.

హాస్యావధాన స్రష్టగా, అపర తెనాలి రామకృష్ణునిగా లబ్ధప్రతిష్ఠులైన శంకరనారాయణ

స్వస్థలం ప్రకాశం జిల్లా, దొనకొండ మండలలోని మంగినపూడి గ్రామం. కళారంగంలోను,సాహితీరంగంలోను ధిషణగల డాక్టర్ కన్నెగంటిరాజమల్లాచారికి అనుంగు శిష్యులు.
ప్రతిభ,

వ్యుత్పత్తి, అభ్యాసాలతో మెరుగులు దిద్దుకున్న తనవైన జ్ఞాన దీప్తులను పత్రికాముఖంగా

ప్రసరింపజేస్తూ శంకరనారాయణ అవిశ్రాంత కృషి చేస్తున్నారు. ప్రసిద్ధ శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి సన్నిధిలో గురువులే పృచ్ఛకులుగా వ్యవహరిస్తుండగా 1974లో మార్కాపురంలో అవధానిగాఆరంగేట్రం చేసిన శంకరనారాయణ 15 పైగా అష్టావధానాలు చేసి సాహిత్యంలోను,

ఆశుకవనంలోను తన ప్రజ్ఞను చాటి చెప్పారు. వ్యంగ్యంగా, చమత్కారవంతంగా మాట్లాడడం

వీరికి బాల్యంనుండే అలవడిన సహజవిద్య. ఆశుధారను, సమగ్ర విషయ ధారణను, తనదైన

చమత్కార సంభాషణా నిపుణతను జతకూర్చి హాస్యావధానంగా శంకరనారాయణ చేసినకళాసృష్టి నేటికి 400 పైగా ప్రదర్శనలతో దేశవిదేశాలలో రసజ్ఞులను మంత్రముగ్ధులనుచేస్తోంది.

International Journal of Multidisciplinary Advanced Research Trends(IJMART)
A Peer Reviewed (Referred) International Jounral
http://ijmart.in/
Email: editor.ijmart@gmail.com
ISSN : 2349-7408

హాస్యావధాన విధి విధానాలు :-

ప్రక్రియ సృష్టికర్త శంకరనారయణ ఈ అవధానానికి నియమ నిబంధనలు పెట్టలేదు.

ఆరోగ్యంగా, ఆనందంగా అందరూ కలసి నవ్వుకోడానికి నిబంధనలెందుకంటారాయన.

కాకుంటే ప్రక్రియాపరంగా ఒక విధానమంటూ ఉండాలిగా. . . . వాటిని ఈ విధంగా

రూపరచారు.

- వాగ్ధార, సద్యస్ఫూర్తి,చమత్కారనైపుణ్యం ప్రధానంగా సాగే ఈ కళలో ధారణతో పనిలేదు. అంటే సాహిత్యావధానాల్లో లాగా చివరన అప్పగించ నక్కరలేదు.
- సభాజనుల ఉత్సాహాన్ని బట్టి, ప్రదర్శనకు కేటాయించిన వేళనుబట్టి కనీసం 2 గంటల నుండి 3 గంటల నిడివి వరకు అవధానం సాగుతుంది. కనీసం సమయంగాని, గరిష్ట సమయంగాని నిర్దేశం కాదు.
- పృచ్ఛకులకు ఛందో, వ్యాకరణ, సాహిత్య శాస్త్రాల ప్రావీణ్యం అక్కరలేదు.

  పృచ్ఛకుల సంఖ్యలో పరిమితిగాని,పృచ్ఛకాంశాల విషయమై నిర్దేశంగానీ లేవు.
- హాస్యానికి సంబంధించిన కళకావున స్వారస్యతగల ప్రశ్నలను సభాజనులు ఎవరైనా సంధించవచ్చు.
- కులమత వివాదాలు, అశ్లీల, అసభ్య భాషణలు ప్రశ్నలుగా పరిగణించబడవు.

ఇవీ హాస్యావధాన పంచసూత్రాలు. శృంగారాత్మకతగల ప్రశ్నలకుకూడా బూతు అర్థంగాని,

యేహ్య భావంగానీ, అశ్లీలతగానీ లేకుండా చమత్కార శోభితమైన విరుపుతో సమాధాన

పరచి నవ్వులు పూయించడం శంకరనారాయణ ప్రత్యేకత.

ఉదాహరణకు :-ఇల్లాలికి-ప్రియురాలికి భేదం చెబుతారా ? అంటూ సంధించినప్రశ్నకు-

ఇల్లాలు లాండ్ ఫోన్ లాంటిదని, ప్రియురాలు సెల్‌ఫోన్ లాంటిదని చెబుతూ సెల్‌ఫోన్‌లు

ఎప్పటికప్పడు కొత్తమోడల్స్ వస్తాయని, పైగా రీఛార్జ్ చేయించాలని చమత్కరిస్తారు. సామాజిక వస్తవాలను అన్వయాత్మకంగా విరచి చెప్పడంవల్ల హాస్యరససిద్ధి కలిగించడంజరుగుతుంది. కొన్ని చోట్ల పదాల విరుపులు, కొన్ని చోట్ల భావాత్మక అన్వయాలు, మరికొన్ని

చోట్ల ప్రతీకల ప్రయోగాలు హాస్యావధానాల విజయాలకు సోపానాలుగా మలచు కుంటారు.

ఇది అంత తేలికైన పనికాదు. నవీన యాంత్రిక జీవనంలో మనిషి అనుభూతులను

మరచిపోయాడు. నిజమైన ఆనందానికి దూరమైనాడు. ఇప్పడు ఆనందం ఇకిలింతకు

పరిమితమై కృతకమైపోయింది. అన్నిచోట్ల, అన్ని స్థాయిల్లో , జనమందరిదీ బ్రతుకు

పోరాటమే. అసంతృప్త గమనమే. జనాళికి స్వాంతన కలగాలంటే మనసారా నవ్వాలి. ఆనవ్వు

అనుభూతులనుండి పొంగి రావాలి. ఆంగిక అభినయాలద్వారా హాస్యాన్ని పండించడంగతంలో నాటకాల ద్వారా , ప్రస్తుతం చలన చిత్రాల ద్వారా మనం గమిస్తూనే ఉన్నాం . నానారసస్థాయిలుగల జనబాహుళ్యాన్ని ఒకేసారి ఒకవ్యక్తి ఒకరసంవైపుకు మళ్లించి కేవలం

ధన్యాత్మక సంభాషణచాతుర్యంతో రసాస్వాదనమగ్నులుగా చేయడం ఈకళను అవధానంగా

గుర్తించి గౌరవించడానికి ప్రధాన కారణంగా నిర్వచించవచ్చు..

ఆధునిక కళారంగాల్లో బలమైన భూమిక వహిస్తున్న చలనచిత్ర కళారంగమే

హాస్యావధాన ఆవిర్భావానికి ఊపిరులూదింది. డా॥ మాడుగుల నాగఫణిశర్మ, డా॥గరికపాటి

నరసింహరావు వంటి ప్రముఖుల అవధానాలలో అప్రస్తుత ప్రశంస పృచ్ఛకులుగా సభనురసరంజితంచేస్తూ శంకరనారాయణ ఒక విలక్షణతకు తెరలేపారు. అవధానితో సమానంగా

ప్రేక్షకుల అభిమానాన్ని, మన్ననలను చూరగొన్నారు. చలనచిత్రరంగంలో పేరెన్నికగల హాస్య

International Journal of Multidisciplinary Advanced Research Trends(IJMART)
A Peer Reviewed (Referred) International Jounral
http://ijmart.in/
Email: editor.ijmart@gmail.com
ISSN : 2349-7408

నటులు నిర్వహించిన అప్రస్తుత ప్రశంస కంటే శబ్ద, అర్థ, ధ్వని చమత్కారాలతో కూడిన

శంకరనారాయణ సంభాషణావిన్యాసం సాహిత్యావధాన సభలనుసైతం హోరెత్తించాయి.

వేలాది సభాజనం ఎప్పటికప్పుడు పునరుత్తేజితులౌతూ అవధాన పద్య మాధుర్యాలనుఆస్వాదించడానికి కావల్సిన ఉత్సాహాన్ని, సంసిద్ధతను సమకూర్చడంలో శంకరనారాయఅప్రసుత ప్రశంస నిర్వహణది ప్రముఖమేకాదు, ప్రధానపాత్ర కూడా. ఈస్ఫూర్తితోనే కొత్తఆలోచనరూపుతొడిగింది. బ్రహ్మానందం, తనికెళ్లభరణి, కోటశ్రీనివాసరావు, ఏ.వి.యస్,బాబుమోహన్ తదితర హాస్యనటుల చొరవతో 1997 డిసెంబర్ 31 వతేదిన తొలి

'హాస్యావధానం' ప్రదర్శితమైంది. విస్తృత ప్రదర్శనల విజయయాత్రకు భాగ్యనగరం తొలివేదికగా నిలచింది.నేలనాలుగు చెరగులా విశేషాదరణ పొందిన ఈకళ ఇప్పటికి 400 లకు పైగా ప్రదర్శనలు పొందిందంటే శంకరనారాయణుని ప్రతిభాప్రావీణ్యాలను వేరుగా చెప్పనక్కరలేదు.

కవిత్వంతోపాటు వ్యంగ్యరచనలు, ప్రత్యేక వ్యాసాలు, వార్తాకథనాలు రాస్తూ తనదైనచమత్కార ధోరణితో పాఠకులను, సాహితీప్రియులను అలరిస్తున్న శంకరనారాయణ అగ్నిసంగీతం, చమక్కులు, మహర్దశ, శంకరాలు, తీపిగుర్తులు, కనకదుర్గ శతకం వంటి19 రచనలు వెలయించారు. పత్రికల్లో వీరు నిర్వహించిన పంచతంత్రం, తిరగమోత,ఫన్‌గన్, వంటి అసంఖ్యాక శీర్షికలు తెలుగుపాఠకులహృదయాలను అలరించాయి. వీరి రచనలు తెలుగుపాఠకలోకంతోపాటు మహాకవి దాశరథి, జ్ఞానపీఠపురస్కార గ్రహీత డా॥ సి.నారాయణరెడ్డి తదితరప్రముఖుల అభినందనలుపొందగలిగాయి.

పట్టుసడలకుండా నవనవోన్మేషంగా సాగుతున్న హాస్యావధాన ప్రదర్శనలకు, ప్రతిభ

కుమెచ్చి అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు రెండు గౌరవడాక్టరేట్‌పట్టాలు ప్రదానంచేయగా,కళావాచస్పతి, హాస్యబ్రహ్మ, నవ్వుల నవాబు, శబ్దవశంకర వంటి ముప్పైకి పైచిలుకు బిరుదుపురస్కారాలు శంకరనారాయణను వరించాయి. లిమ్కాబుక్ ఆఫ్ రికార్డులలో రెండు

రికార్డులు నెలకొల్పారు. రెండు స్వర్ణకంకణాలు, పతకాలు, రజితకిరీటం అందుకున్న ఈహస్యావధానిని కువైట్‌లోని తెలుగు కళాసమితి దీనార్‌లతో అభిషేకించి సత్కరించింది.అమెరికా, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, దుబాయ్, సింగపూర్‌లతోసహా వివిధదేశాల తెలుగుసంఘాలు హాస్యావధాన సభలు పెట్టించి, శంకరనారాయణను నవ్వులయువరాజుగా గుర్తించగా,

విశ్వవిఖ్యాత హాస్య సార్వభౌమునిగా గౌరవించాయి. నిస్తాణంగా సాగుతున్న నవీన జీవనంహాస్యంకోసం, నిజమైన ఆనందంకోసం ఎంత అలమటిస్తోందో పసిగట్టిన శంకర నారాయణ ఒక కళాసృష్టి ద్వారా సమాజిక కొరత పూరించే పయత్నం చేసి సఫలీ

కృతులైనారు. జనజీవిత వెలుగులకై ప్రతిభావంతులు చూడాల్సిన అనేక కోణాలకు తానొకప్రేరణగా నిలచారు. డెబ్బైకి పైగా ప్రముఖ సంస్థలు గౌరవ పురస్కారాలతో శంకరనారాయణను సత్కరించాయి.

<u>ఆశు హాస్యధారలో కొన్ని ఉదాహరణలు :-</u> ప్రశ్నవెలువడిన వెంటనే తడుము

కోకుండా చెప్పడం ఒకయెత్తయితే దాన్ని హాస్యంలో ముంచెత్తడం మరొకయెత్తు.

❖ జనం బయటకొస్తే పోలీసుల్ని చూసి సాధాణంగా భయపడుతుంటారుకదా, మరిపోలీసులకు ఎవర్ని చూస్తే భయం - అనేది ప్రశ్న

= పోలీసులు ఇంటా బయట కూడా 'హోంమినిస్టర్'నిచూస్తే వణికిపోతారు అంటూ జవాబు.

❖ సీతారాములు, లక్ష్మీనారాయణులు, పార్వతీపరమేశ్వరులు., ఇట్లాదంపతుల

పేర్లు ఆడవాళ్లతో మొదలౌతాయికదా ' నలదమయంతు'ల విషయంలో

పేర్లు తిరగబడ్డాయెందుకు - ఇది ప్రశ్న.

= మగాళ్లకు వంటరావాలండీ, వంటవస్తేనే ప్రాధాన్యత. మీరు ముందు చెప్పిన పేర్లలో మగాళ్లు ఎక్కడన్నా వంట చేసినట్లుందా... నలుడు వంటచేసాడుగా...

అదన్నమాట అసలు సంగతి అంటారు శంకరనారాయణ.

❖ మరొకచోట చమత్కరిస్తూ....

"మాతాత అదృష్టవంతుడు, ప్రశాంతంగా చనిపోయాడు" అని కాస్తంత

International Journal of Multidisciplinary Advanced Research Trends(IJMART)
A Peer Reviewed (Referred) International Jounral
http://ijmart.in/
Email: editor.ijmart@gmail.com
ISSN : 2349-7408

ఆగుతాడు - జనం అయోమయంగా. . . తర్వాతయే ంటి అని ఆతృతగా

చూస్తుండగానే, " అతను నడిపిన ట్రైన్‌లోని ప్రయాణికుల్లాగా ఆర్తనాదాలు

చెయ్యకుండా పాపం నిద్రలోనే ప్రశాంతంగా వెళ్ళిపోయారు" అని

ముక్తాయింపు. అంటే తాతగారు ట్రైన్ నడుపుతూ నిద్రపోయేవారన్నమాట.

సభహోరెత్తుతుంది.

❖ మరొక సందర్భంలో

"ఉద్యోగం పురుషలక్షణం అంటారుకదా, మరి స్త్రీలక్షణం? " ప్రశ్నిస్తే..

వెంటనే- తను అనుకున్నపని అనుకున్నట్టుగా చేయించే యజమాన్యం స్త్రీలక్షణం అంటూ చమత్కరిస్తారు.

ఇలాంటి మాటలు అసంఖ్యాకంగా హాస్యావధానాల్లో పరిమళిస్తాయి. ప్రసంగ

ధోరణి, స్వరస్థాయి, పదాలవిరుపు, ఊనికలతో పాటు భాషా వైదుష్యం, నానావిషయ పండితి

కలగలిసి కనుపించే హాస్యావధానంలో తెలుగుసాహిత్య విషయాలు,ప్రాచీన కవిసమయాలు,

కావ్యగత హాస్యోక్తులు సందర్భానుసారంగా ప్రయోగితమౌతూ ఉంటాయి. మాటలద్వారానవ్వులు పూయించడమే గాక, మానవత్వాన్ని కూడా చిగురింపజేసే ప్రయత్నంలో శంకర

నారాయణ చేస్తున్నకృషి ప్రశంసనీయం. తెలుగుభాషామతల్లి ధరించిన అవధాన మాలలోహాస్యావధానం కూడా వసివాడని పుష్పరాజమే. ఉదాత్తత, అవసరతకలిగిన ఈ అద్భుత కళను

మరింతమంది ఆపోశనపట్టి 'హాస్యావధాన' కళారంగాన్ని సుసంపన్నం చేసుకుంటూ

కాపాడతారని ఆశిద్దాం.

ఉపయుక్త గ్రంథాలు

1. కావ్యలంకార సంగ్రహము - శ్రీరామరాజభూషణుడు (శ్రీసన్నిధానం వారి వాఖ్య)

2. అవధానవిద్య - డా॥ సి.వి. సుబ్బన్న శతావధాని

3. అవధానవిద్య ఆరంభవికాసాలు - డా॥ రాళ్ళబండి కవితాప్రసాద్

4. ఆంధ్రుము-అవధానప్రక్రియ - డా॥ కంభంపాటి గోపాలకృష్ణమూర్తి

5. ప్రకాశంజిల్లాలో అవధానకళ - డా॥ కప్పగంతుల మధుసూదన్

6. అవధానవిద్యా సర్వస్వము - డా॥ రాపాక ఏకాంబరాచార్యులు

7. శ్రీరస్తు-హాస్యావధాని అభినందనసంచిక - కె.వి. రమణారెడ్డి

8. డా॥ శంకరనారాయణగారితో చర్చాగోష్ఠి.